W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

24-1-2026



## రంజాన్ మాసంలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**



ఫిబ్రవరి 18వ తేదీ నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ మాసంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది.

02



03

# మొక్కుబడిగా ప్రారంభమైన రామదాసు జయంతి ఉత్సవాలు

## భక్తులు రాక వెలవెల..

### ప్రచారం కరువు.. నిర్వహణలో నిర్లక్ష్యం



నేలకొండపల్లి, మహా

పరమ భక్త గ్రేసరుడు కంచర్ల గోపన్న (భక్తరామదాసు) జయంతి ఉత్సవాలు ప్రారంభం మొక్కుబడిగా ప్రారంభమయ్యాయి. భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా యంత్రాంగం, భద్రాచలం దేవస్థానం, విద్వత్ కళాపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు భక్తులు రాక వెలవెలబోయింది. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను నిర్వహించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. నిర్వహకుల తీరు పై విమర్శలు... ఏకపక్షం నిర్ణయాల వలన భక్తులు రామదాసు ధ్యాన మందిరం వైపు తొంగి చూడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నేలకొండపల్లి, మహా



05

## పాతాళ గంగా.. పైపైకి

గంగమ్మ కరుణించింది.. పాతాళం వదిలి పైపైకి కదిలి వచ్చింది. దీనితో ఆ రైతులు సాక్షాత్తు ఆ గంగమ్మ తల్లి తమ ఇంటికి తరలి వచ్చింది అని ఆనందం వ్యక్తం చేశారు. వివరాలు...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం అమరారం లో కొట్లేశీ నాగయ్య పొలం,చిచ్చడి రంగారావు పొలం లో బోర్లు వేయించారు.



10

## 12వ వార్డులో పడకేసిన పారిశుధ్యం

చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని 12వ వార్డు రాంనగర్లో పారిశుధ్యం పడకేసింది. గత కొద్ది రోజులుగా రోడ్డు పక్కనే చెత్తకుప్పల నిల్వలు దర్శనమిస్తున్నప్పటికీ వాటిని తీసివేయించే విషయంలో ఎవరు పట్టించు కోకపోవడం విచారకరం.



10

## పోటీకి సై..!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందడి తీవ్రమైంది. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రేపోమాపో విడుదలయ్యే అవ కాశం ఉండటంతో ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపికలో నిమగ్నమయ్యాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది.



03

## కోడిపందాల స్థావరంపై పోలీసుల దాడి

### ఇద్దరి అరెస్టూ నగదు, వాహనాల స్వాధీనం

అశ్వారావుపేట మండలం భీమునిగూడెం గ్రామ శివారులో నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరంపై అశ్వారావుపేట పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిని అశ్వారావుపేట ఎస్సై యయాతి రాజు తన సిబ్బందితో కలిసి శుక్రవారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో నిర్వహించారు.

# రంజాన్ మాసంలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఫిబ్రవరి 18వ తేదీ నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ మాసంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మసీదుల పరిసరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని మసీదు ఆవరణల్లో ఉన్న పిచ్చి మొక్కలు చెత్తను తొలగించి పరిశుభ్రతను కాపాడాలని పంచాయతీ రాజ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే త్రాగునీటి సరఫరా నాణ్యతను మెరుగుపర్చేందుకు బావులు నీటి ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ వినియోగించాలని సూచించారు. రంజాన్ మాసంలో ప్రార్థన సమయాలను దృష్టిలో ఉంచుకొని రెండు పూటలా త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రతి మసీదు పరిధిలోని లైన్?మన్ ఫోన్ నంబర్లను మసీదు పెద్దలకు అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్సులు అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షణ చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రార్థనా మందిరాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలు తదితర నిత్యావసర వస్తువులు సరిపడా అందుబాటులో ఉండేలా డైరీ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని మసీదులు వాటి మత పెద్దల పూర్తి వివరాలను సంబంధిత శాఖలు సమర్పించాలని కోరారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రజలు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు కలగకుండా దుకాణాలు ఎక్కువ సమయం తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో సామరస్యంతో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, పోలీస్ శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, జిల్లా అదనపు వైద్య అధికారి, కొత్తగూడెం పాల్వంచ ఇల్లందు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరువ కావడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్?లో నిర్వహించిన కార్యక్రమంలో మెగా ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించిన మీసేవ కేంద్ర నిర్వాహకులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే ప్రజలకు అవసరమైన ఆదాయ కుల జనన--మరణ ధృవీకరణ పత్రాలు నివాస ధృవీకరణ పత్రాలు తదితర ముఖ్యమైన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ వేగవంతంగా జరగాలని అన్నారు. అలాగే విద్యార్థులకు స్కాలర్షిప్?ల మంజూరు వివిధ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ ఆధార్ సంబంధిత సేవలు వంటి అంశాల్లో మీసేవ కేంద్రాలు ప్రజలకు మొదటి సంప్రదింపు కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజలు వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వస్తున్న నేపథ్యంలో కేంద్ర నిర్వాహకులు పూర్తి అవగాహనతో సేవలు అందించడంతో పాటు అవసరమైన పత్రాలు విధానాలు గడువులు తదితర అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత వేగవంతమైన సేవల అందజేత లక్ష్యంగా మీసేవ వ్యవస్థ పనిచేయాలని ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే దిశగా నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు. మెగా ఆధార్ క్యాంపుల నిర్వహణ ద్వారా వేలాది మందికి ఆధార్ నమోదు సవరణ సేవలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మీసేవ కేంద్ర నిర్వాహకులను కోరారు. ప్రభుత్వ--ప్రజల మధ్య వారధిగా మీసేవ కేంద్రాలు పనిచేస్తూ సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు తోడ్పడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, టి జి టి ఎస్ కృష్ణ మూర్తి, మీసేవ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు



**నేలకొండపల్లి, మహా:** వసంత పంచమి సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాలలో సరస్వతి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు అక్షర్యాభ్యాసం చేశారు. గురువులకు సన్మానం చేశారు. మంగాపురతండా పాఠశాలలో ఉన్న సరస్వతి విగ్రహం కు పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధీరావత్ అశోక రాణి తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయంలో గత 40 ఏళ్ల గా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన గురువు మాధవరావు ను వాసవి భక్త రామదాసు క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేగూరి హనుమంతరావు, దోసపాటి కల్పన, నాగుబండి -శ్రీనివాసరావు, కొత్తా కరుణ, స్రవంతి, కళ్యాణి, శ్రీదేవి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ త్యాగం మరవలేనిది



**నేలకొండపల్లి, మహా:** సుభాష్ చంద్రబోస్ త్యాగం మరవలేనిదని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బోస్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు...ఆయన చేసిన పోరాటాలను వివరించారు. గొప్ప దేశభక్తుడన్నారు. స్వాతంత్ర పోరాటాలు ఆయన జీవితం త్యాగం ఎప్పటికీ నిలిచిపోతుందని అన్నారు. ఆయన సేవలు దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, కల్యాణల నాగేశ్వరరావు. సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, తొ.గాటి నాగాచారీ, పిట్టల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దునూరులో సారథి కళాకారుల ప్రదర్శన

**తల్లాడ, జనవరి 23: (మహా):** జిల్లా కలెక్టరు ఆదేశానుసారం, జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి (టి ఎస్ ఎస్) కళాకారులు శుక్రవారం తల్లాడ మండలంలోని ముద్దునూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తమ ఆటపాట ద్వారా ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీలను, పచ్చదనం పరిశుభ్రత, రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ ధరించడం, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాలపై కాల్వ కట్ల జాన్ కళాబృందం అవగాహన చైతన్య కళారూపాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు నలగాటి సుధాకర్ రావు, పరకాల అజయ్, పిడియాల లక్ష్మణ్, కొండ్రు జ్యోతి, సునీత, తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు



## కోడిపందాల స్థావరంపై పోలీసుల దాడి

**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మండలం భీమునిగూడెం గ్రామ శివారులో నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరంపై అశ్వారావుపేట పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిని అశ్వారావుపేట ఎస్సై యయాతి రాజు తన సిబ్బందితో కలిసి శుక్రవారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో నిర్వహించారు. దాడిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, రెండు కోడిపుంజులు, రెండు మోటార్ సైకిళ్లు, రూ.13,500 నగదు, ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కోడిపందాలు నిర్వహిస్తున్న సమయంలో మరికొంతమంది అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

## బ్రిలియంట్‌లో అక్షరాభ్యాస వేడుకలు



**బూర్గంపహాడ్ మహా:** స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల నందు సామూహిక అక్షరాభ్యాస వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్ స్వర్ణకుమారి దంపతులు వసంత పంచమని పురస్కరించుకొని సరస్వతి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి అమ్మవారికి వేద పండితుల సమక్షంలో అభిషేక అర్చనలు నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించి అమ్మవారిని పూలతో అలంకరించారు. ఈ అక్షరాభ్యాస కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి దాదాపు 36 మంది దంపతులు తన చిన్నారులతో పూజలో పాల్గొన్నారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని గావించారు అక్షరాభ్యాసం చేయించుకున్నటువంటి మహిళలకు బ్రిలియంట్ యాజమాన్యం వారు కుంకుమ తాంబూలాలను అందించారు ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది పైగా భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఎన్.ఆర్ మాట్లాడుతూ వాగ్దేవి అయిన సరస్వతి మాత పుట్టినరోజును ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది పిల్లలపై ఆ సరస్వతీమాత కృపా కరుణ ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల యాజమాన్యం, తల్లిదండ్రులు చిన్నారులు, భక్తులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# మొక్కుబడిగా ప్రారంభమైన రామదాసు జయంతి ఉత్సవాలు

**నేలకొండపల్లి, మహా:** పరమ భక్త గ్రేసరుడు కంచర్ల గోపన్న (భక్తరామదాసు) జయంతి ఉత్సవాలు ప్రారంభం మొక్కుబడిగా ప్రారంభమయ్యాయి. భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా యంత్రాంగం, భద్రాచలం దేవస్థానం, విద్వత్ కళాపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు భక్తులు రాక వెలవెలబోయింది. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను నిర్వహించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. నిర్వహాకుల తీరు పై విమర్శలు... ఏకపక్షం నిర్ణయాల వలన భక్తులు రామదాసు ధ్యాన మందిరం వైపు తొంగి చూడటం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. తొలి రోజు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. -పట్టణం లో నగర సంకీర్తన చేశారు. చిన్నారులు వేషదారణ ప్రదర్శనంలో ఆకర్షణ గా నిలిచారు. వివిధ సంఘాల వారు భక్తరామదాసు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మందిరంలో గోమాత పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా కళాకారులు తప్ప ఆశించిన స్థాయి లో భక్తులు



రాకపోవటంతో నిర్వహాకులు నిరాశ చెందారు. చివరకు మండల స్థాయి అధికారులు కూడ ఉత్సవాల వైపు తొంగి చూడకపోవటం విశేషం. తొలి రోజు వివిధ ప్రాంతాల కు చెందిన కళాకారులు సాంస్కృతిక ప్రదర్శన లు నిర్వహించారు. మొత్తం మీద కళాప్రదర్శనలతో మమ అనిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాద్, పాలడుగు పూర్ణచందర్ ప్రసాద్, జెర్రిపోతుల అంజిని, నాగుబండి శ్రీనివాసరావు, దోసపాటి కల్పన, కొడిరెక్కల వినోద్, రేగూరి హనుమంతరావు, పసుపులేటి శ్రీలత, రాయపూడి రోహిత్, బచ్చలకూరి నాగరాజు, సామాల కోటేశ్వరరావు, కురాకుల ప్రమీలా, ఓరుగంటి నారాయణరావు, యలమద్ది లెనిన్, కడియాల నరేష్, చిలకబత్తిని వీరబాబు, నల్లాని మల్లిఖార్జున్రావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్-2026 క్రీడలు ప్రారంభం

**పినపాక, మహా:** క్రీడల్లో విద్యార్థుల యువత నైపుణ్యాలను వెలక్కి తీయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2026 సీఎం కప్ క్రీడలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి.జానంపేట క్లస్టర్ లో ఉప సర్పంచ్ దాట్ల రాజేష్, మండల విద్యాశాఖ ఆధికారి కొమరం నాగయ్య లు ప్రారంభించారు .ఈ సందర్భంగా ముఖ్య ముఖ్య అతిధులు మాట్లాడుతూ ...యువత పల్లెల నుండి పట్టణ స్థాయి వరకు క్రీడల్లో రాణించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రీడలను యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించి మొదటి దశ నుండి అంటే కష్టస్థాయి నుంచి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయిలో రాణించి జిల్లాస్థాయి క్రీడల రాణించాలని అన్నారు. క్రీడలతో స్నేహభావం పెరగటంతో పాటు, చెడు వ్యసనాలకు దూరంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జానంపేట





ప్రజల ఉపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, ఈ బయ్యారం పిడి బి. వీరన్న, జానంపేట వార్డు మెంబర్లు, పొనుగోటి చందర్ రావు, కంబ్బాకు రమేష్, వాసం కుమార్, విజయ క్రాంతి రిపోర్టర్ పినపాక అత్తి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దందర నరేష్, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు. పినపాక మండలం పినపాక లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను తోగ్గూడెం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ అచ్చా నవీన్, పినపాక ఉపసర్పంచ్ బోడ తిరుపతి, భూపాలపట్నం ఉపసర్పంచ్ నిట్టా శిరీష ఆధ్వర్యంలో శుక్రవారం పినపాక మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ రమణ మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# పేదరికంని కూకటి వేళ్ళతో లేపగలిగే శక్తి విద్య మాత్రమే

**బూర్గంపహాడ్ మహా:** తరతరాల అనిచివేత ను,పేదరికాన్ని కూకటివేళ్లతో లేపగలిగే శక్తి విద్యకు మాత్రమే ఉంటుందని ఇన్చార్జి ప్రిన్సిపల్ సత్యేంద్ర కుమార్ అన్నారు.బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ అధ్యక్షతన శుక్రవారం తల్లిదండ్రుల తో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు, క్రమశిక్షణ, విలువల సమాహారమే విద్య అని, చదువు వలన జీవితాన్ని నడిపించగలిగిన నాలెడ్జ్, క్రమశిక్షణ వలన సంస్కారం, విలువల వలన




మానవత్వం పరిమ లించగలదని అన్నారు. సమాజం లోని మూఢనమ్మకాలను, తార తమ్యాలను విద్యమాత్రమే రూపుమాపగలదని అన్నారు.విద్యలో ఉపాధ్యాయులు మార్గదర్శకులు, తల్లిదండ్రులు ప్రోత్సహాకులు, విద్యార్థులు శ్రద్ధతో కృషి చేసే సాధకులు అని గుర్తు చేస్తారు. ఉదాహరణగా, ఒక రైతు పొలంలో విత్తనాలు వేసినట్లయితే విత్తనం ఉన్న సూర్య కాంతి లేకపోతే మొలకెత్తదు, నీరు లేకపోతే మొక్క పెరగదు, రైతు శ్రద్ధ లేకపోతే పంట రాదు. అలాగే విద్యార్థి కృషి విత్తనం, ఉపాధ్యాయులు బోధన సూర్యకాంతి, తల్లిదండ్రుల సహకారం నీరు. ఈ మూడు శక్తులు సమన్వయం తో పనిచేస్తే విద్యార్థికి సంపూర్ణ విద్యను అందించగలం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యాపక బృందం, అధ్యాపకే తర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

మహా పత్రిక
ANN తెలుగు





# సాంస్కృతిక ప్రదర్శనల ఎంపికలు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నందు 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకలలో విద్యార్థుల ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనల ఎంపిక కార్యక్రమం శుక్రవారం కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ నందు నిర్వహించారు. ఈ ఎంపికలకు కొత్తగూడెం పట్టణంలోని గల వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన విధ్యార్థిని విధ్యార్థులు ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో డి?జి?ఎం(పర్సనల్) బి.శివకేశవరావు, డి?వైపి?ఎంలు కే.శివ కుమార్, కే.సునిల్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, స్కౌంట్స్ అండ్ గైడ్స్ వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన విధ్యార్థినీ విధ్యార్థులు పాల్గొన్నారు.











# రోడ్డు భద్రత అందరి బాధ్యత

**బూర్గంపహాడ్ మహా:** రహదారి భద్రత మనందరి బాధ్యత అని డిఎస్పి సతీష్ కుమార్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా సారపాక లో శుక్రవారం స్థానిక ఎస్సై మెడ ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత వారోత్సవాలు జనవరి 1 నుండి 31 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ వారోత్సవాల లేదా మాసోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం రహదారి ప్రమాదాలను తగ్గించడం , రహదారి భద్రత గురించి అవగాహన కల్పించడం వాహనాలు నడిపే ప్రతి డ్రైవరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా సహకరించాలని కోరారు. వాహనాలు నడిపే సమయంలో రహదారి నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు. ఫిట్నెస్ ఉన్న వాహనాలను మాత్రమే రహదారిపై నడపాలని ఫిట్నెస్ లేని వాహనాలను రహదారిపై నడిపే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు వాహనం నాయుడుపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారు డ్రైవింగ్ చేసేవారు తప్పనిసరిగా సీట్ బెల్టు పెట్టుకోవాలని సూచించారు. అతివేగంగా వాహనాలు నడపడం మనతోపాటు ఎదుటి వాహనాలకు ప్రమాదాన్ని కలిగించిన వారు అవుతామని అది గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య, స్థానిక సర్పంచ్ కిషోర్ నాయక్, అదనపు ఎస? నాగబిక్షం, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.




# తెలుగు భాషతోనే గౌరవం

## జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** తెలుగు భాషతోనే గౌరవం లభిస్తుందని అంతేకాకుండా ఆ భాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ పోటీతత్వంతోనే విద్యార్థుల్లో దాగివున్న టాలెంట్ బయటకు వస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి అన్నారు. బాలోత్సవ్ చిల్డ్రన్స్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ వారి నిర్వహణలో ఏర్పాటు చేసిన కథా--కవితా కార్యశాలల కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రచనలోని మెళుకువలను నేర్చుకుని మంచి రచయితలుగా కవులుగా ఎదిగి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పుప్పాల కృష్ణమూర్తి రచించిన బాలల కథా పుస్తకం ఆవిష్కరణ చేశారు. బాలోత్సవ్ జాతీయ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్?బాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడమే ఈ కార్యశాలల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ సాహిత్య సాధన ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థుల్లో సాహిత్యాసక్తిని పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో దోహదపడిందని తెలిపారు. ఈ కార్యశాలల్లో విద్యార్థులు పాల్గొనగా వారిని మూడు కవితా తరగతులు, ఐదు కథా తరగతులుగా విభజించి ప్రముఖ రచయితలతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ప్రముఖ కవి అందెశ్రీకి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.మైనారిటీ స్కూల్ పాల్వంచ విద్యార్థినీల నృత్యము, డిఎవి స్కూల్ విద్యార్థినీలు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని మధురంగా ఆలపించి సభను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కవులు కథకులు పల్లిపట్టు నాగరాజు, జాస్తి రమాదేవి, పుప్పాల కృష్ణమూర్తి, శ్రీనివాస్ గౌడ్, కోనూరి రవికుమార్, నందకిషోర్, భగవంతం, శిరంశెట్టి కాంతారావు, మండవ సుబ్బారావు,చిట్టి మధుసూదన్ రావు, పరుచూరి వెంకట్రావు, అరిపిరెడ్డి సూర్యనారాయణ, కొత్తగూడెం క్లబ్ మేనేజర్ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులంలో ఐదో తరగతి ప్రవేశాలకు ఆహ్వానం

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ పి వెంకట గీత జ్యోతి తెలిపారు. మండల కేంద్రంలోని పెద్ద మసీదులో శుక్రవారం పెద్ద మసీద్ అధ్యక్షులు ఎస్కే యాకూబ్ జాని చేతులమీదుగా ప్రవేశాల ఆహ్వాన గోడపత్రికను ఆవిష్కరించారు.ఐదవ తరగతిలో 40 సీట్లకు గాను , 30 మైనారిటీలకు , 5 బీసీ లకు, 2 ఎస్సీ లకు, 2 ఎస్టీ లకు, 1 ఓసీ సీట్లు కలవని, ప్రవేశాల కోసం విద్యార్థులు నేరుగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాల కోసం 9553745430 (ప్రిన్సిపాల్), 7995057880(పాఠశాల) ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.





# పాతాళ గంగా..
# పైపైకి

**పినపాక, మహా:** గంగమ్మ కరుణించింది.. పాతాళం వదిలి పై పైకి కదిలి వచ్చింది.దీని తో ఆ రైతు లు సాక్షాత్తు ఆ గంగమ్మ తల్లి తమ ఇంటికి తరలి వచ్చింది అని ఆనందం వ్యక్తం చేశారు. వివరాలు...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం అమరారం లో కొట్టేశీ నాగయ్య పొలం,చిచ్చడి రంగారావు పొలంలో బోర్లు వేయించారు. ఐతే మోటర్లు బిగించకుండానే బోరు కు ఏర్పాటు చేసిన గొట్టాల ద్వారా నీరు నిరంతరాయంగా పైకి ఉబికి వస్తుండడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. దీనితో ఆయా పొలాల రైతులకు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. బోరు గొట్టాల ద్వారా నీరు నిరంతరంగా రావడంతో చుట్టుపక్కల రైతులు ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు.





# రోడ్డు భద్రత
# నిబంధనలు పాటించాలి

**తల్లాడ, మహా:** సమాజంలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు సూచనలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని కల్లూరు ఏసిపి వసుంధర సూచించారు శుక్రవారం తల్లాడలో ఎరైవ్ ఏలైవ్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. తొలుత క్రీస్తు జ్యోతి కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు రాకపోకలు సాగించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూచించారు. ఈ సందర్భంగా హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను ఆమె వివరించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా సీఐ, తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ, వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్?లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటించి, విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేషన్?లో భాగంగా విద్యార్థులకు ఆహార అలవాట్లు, వ్యక్తిగత శుభ్రత ప్రాధాన్యతపై వివరించారు. శుభ్రమైన జీవన విధానం ద్వారా అనారోగ్యాల నుంచి ఎలా రక్షణ పొందవచ్చో సులభంగా అవగాహన కల్పించారు. తదుపరి స్వచ్ఛ భారత్ అంశంపై విద్యార్థులకు వ్రాతపూర్వక పరీక్షలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు దుర్గ భవాని, ఆశవర్ధిని, సీత, మంగతయారమ్మ, వీరాకుమారి పాల్గొన్నారు. అలాగే జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు కార్యక్రమానికి సహకరించారు.







## గుట్టకిందగుంపును ఆదర్శంగా తీర్చిదిద్దుతా: సర్పంచ్ రాఘవులు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం గుట్టకిందగుంపు గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివఅద్ధి చేసి ఆదర్శవంతగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ ఉండం రాఘవులు అన్నారు. సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా గుట్టకిందిగుంపులో సమ్మక్క సారలమ్మ దిమ్మెల వద్ద ఏర్పాట్లను సర్పంచ్ పరిశీలించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో రహదారులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్?నాయక్ అండతో రోడ్లను సిసి రోడ్లుగా మార్చి గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానన్నారు. గ్రామంలో ఎలాంటి భేషాజాలు లేకుండా ఐక్యంగా అబివృద్ధి, సంక్షేమ ఫలాలు పేదలకు అందిస్తానని తెలిపారు.



## డాన్ బోస్కో పాఠశాలలో వసంత పంచమి సరస్వతి దేవి పూజ వేడుకలు

**తల్లాడ,, జనవరి, 23 (మహా):** జనవరి 23వ తారీఖు 2026, శుక్రవారం రోజున తల్లాడ మండలంలోని పినపాక నందలి డాన్ బోస్కో పాఠశాలలో వసంత పంచమి సందర్భమున సరస్వతి దేవి పూజ వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఇట్టి పూజలకు ముఖ్య అతిథులుగా ఫాదర్ నిరీక్షణ్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరెస్పాండెంట్ ఫాదర్. వై. ప్రదీప్ రెడ్డి తమ తొలి పలుకులతో ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తనదైన శైలిలో సరస్వతి ఆశీస్సులతో తన సందేశాన్ని అందించారు. సరస్వతి దేవిని చదువుల తల్లిగా, మల్లెపూవు వలే, పున్నమి చంద్రుని వలే, మంచు వలే, ముత్యారహారం వలే, స్వచ్ఛమైన తెల్లని ధవళ వస్త్రములను ధరించి శ్వేత పద్మమునందు ఆశీనురాలైనట్లుగా, బ్రహ్మ విష్ణు, మహేశ్వరులు తదితర దేవతలచే నిత్యం స్తుతింపబడే శక్తిగా, సకల విద్యలకు దేవతగా వర్ణించారు. గౌరవప్రదమైన భక్తి ప్రపత్తులతో సరస్వతి దేవి చిత్రపటమునకు అతిథులు ఫాదర్. నిరీక్షణ పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి పాఠశాల ఉపాధ్యాయురాలు మేడం శ్రీ లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు మరియు తదితరులు సంప్రదాయ పద్ధతిలో కొబ్బరికాయతో ఆశీస్సులు పొందారు. సాంప్రదాయ పద్ధతిలో కొబ్బరికాయలను సమర్పించారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో సాగాలి





**కారేపల్లి, మహా:** విద్యార్థులు ఉన్నత లక్ష్యంగా ముందుకు సాగాలని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి అన్నారు. శుక్రవారం కళాశాల వార్షికోత్సవంను ఉత్సహపూరిత వాతావరణంలో జరిగింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థలదాత నేదునూరి నరేష్, భవన నిర్మాణానికి విరాళ దాత కుమ్మరి కుంట్ల నాగేశ్వరరావు, సింగరేణి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు, కారేపల్లి హైస్కూల్ హెచఎం శ్యామ్, లలిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయ తదితరులు పాల్గొన్నారు.



# కోయగుంపులో సమ్మక్క సారక్కల జాతర

## దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం ఎర్రబోడు కోయగుంపులో సమ్మక్క సారక్క జాతర మూడు రోజుల పాటు ఘనంగా జరిగింది. శుక్రవారం జాతరను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ సందర్శించి సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకోని పూజలు నిర్వహించారు. వయనకు పూజారులు మేళ తాళాలతో స్వాగతం పలికారు. పూజానంతరం పూజారులతో కలసి మాజీ ఎమ్మెల్యే కోయ నఅత్యం చేశారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆ వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశానన్నారు. జాతర శనివారంతో ముగియనుంది. శశనివారం వనదేవతల నిష్క్రమణతో జాతర ముగుస్తుందని నిర్వహణ కమిటీ సభ్యులు రిటైర్డ్ డీఎస్?పీ కుర్సం పొట్టెయ్య తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఎర్రబోడు, మాణిక్యారం సర్పంచ్?లు ఈసాల అలివేలుమంగ, భూక్యా పద్మ, మాజీ సొసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్?లు భూక్యా సైదా, కుర్సం సత్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు అడపా పుల్లారావు, అజ్మీర వీరన్న, భూక్యా వాచ్యా, కాటేపల్లి నవీన్, భూక్యా చాందీ, ఈదర కోటేశ్వరరావు, వాంకుడోత్ విజయ్, ఈదర చలపతి, భూక్యా ప్రసాద్ పాల్గొన్నారు.

## బీజేపీలో చేరికల పర్వం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కొన్ని పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు బిజెపి లోకి వస్తున్నారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధి లోని 44వ డివిజన్ బీజేపీ తరపున కార్పొరేటర్?గా పోటీకి సిద్ధంగా ఉన్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు సమక్షంలో శుక్రవారం పలువురు బిజెపిలోకి చేరారు. వీరందరికీ పోలిశెట్టి వెంకటేశ్వర్లు పార్టీ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్లో బీజేపీ బలపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు అధికారికంగా భారతీయ జనతా పార్టీలో చేరినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ బీజేపీ నాయకులు లింగగిరి వెంకటరామయ్య, కిన్నెర శ్రీను, బొల్లెపోగు నాగేశ్వరావు, ఆగారెడ్డి వెంకట్ రెడ్డి, కొత్తపల్లి విజయ్, చింతలచెర్వు శేఖర్, బానోత్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పవేశాల ప్రచార పోస్టర్ విడుదల

**కారేపల్లి, మహా:** కారేపల్లి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో 2026-27విద్యా సంవత్సర ప్రవేశాలకు సంబంధించిన ప్రచార వాల్ పోస్టర్?ను శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమ కోఆర్డినేటర్ అరుణకుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్లు అన్నింటిని అర్హతను బట్టి భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దారా సావిత్రి, ముస్లిం పెద్దలు ఎండి.బాబు, ఎండీ.యాకూబ్ అలీ, తాజుద్దీన్, మతీన్, షఫీ, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
24-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## ఎన్నికల డీటీ హుస్సేన్





అశ్వారావుపేట, జనవరి 23, మహా : అశ్వారావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వక్తృత్వం, క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు అశ్వారావుపేట హై స్కూలు లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల డీటీ హుస్సేన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన తన స్వీయ వ్యయంతో రూ.3 వేల నగదు బహుమతులు అందజేశారు.

### వక్తృత్వం పోటీల్లో..

సీనియర్స్ విభాగంలో దమ్మపేట జిల్లా పరిషత్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థిని జి.ప్రణీత ప్రథమ, అశ్వారావుపేట జిల్లా పరిషత్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి సాయి కౌశిక్ ద్వితీయ, అన్నపురెడ్డిపల్లి తెలంగాణ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థి వై.జీవన్ కుమార్ తృతీయ స్థానాల్లో నిలిచారు. జూనియర్స్ విభాగంలో ఆసుపాక యూపీఎస్ 8వ తరగతి విద్యార్థి ఏ.వినయ్, నారాయణపురం జిల్లా పరిషత్ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థిని వి.నిఖితా శ్రీ, అశ్వారావుపేట జిల్లా పరిషత్ హైస్కూల్ 7వ తరగతి విద్యార్థిని టీ.నీలిమ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. క్విజ్ పోటీల్లో మామిళ్లవారిగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్, అశ్వారావుపేట తెలంగాణ మైనారిటీ నివాస పాఠశాల, దమ్మపేట జిల్లా పరిషత్ హైస్కూల్ ఒకటి, రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

### డ్రాయింగ్ పోటీల్లో...

సీనియర్స్ విభాగంలో పట్వారిగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి కే.వర్షిత, దమ్మపేట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని వీ.భార్గవి, నారాయణపురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి ఆర్.రోహిత్ వరుసగా నిలిచారు. జూనియర్స్ విభాగంలో దమ్మపేట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని కే.జాన్సీ, నారాయణపురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి టీ.వరుణ్ సందీప్ గెలుపొందారు.

### వ్యాసరచన పోటీల్లో...

సీనియర్స్ విభాగంలో గండుగులపల్లి బి.జోషిత, అచ్యుతాపురం బి.ప్రేమనందిని, ఎస్.కె.బషీర్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. జూనియర్స్ విభాగంలో ఆసుపాక వినయ్, నారాయణపురం నిఖితా శ్రీ, అన్నపురెడ్డిపల్లి నిశాంత్ వరుసక్రమంలో గెలుపొందారు.



# మహాసభను జయప్రదం చేయండి

కారేపల్లి, మహా: ఐద్వా జాతీయ మహాసభలు దేశంలో మహిళ ఉద్యమాలకు దిశానిర్దేశం చేయనున్నాయని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. ఈనెల25 నుండి 28 తేదివరకు హైదారాబాద్‌లో జరుగు ఐద్వా జాతీయ మహాసభలు పురష్కరించుకోని కారేపల్లిలో ఐద్వా జాతీయ మహాసభలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ మహిళలకు స్వేఛ్ఛా సమానత్వం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందన్నారు. మహిళలు అన్నింటిలో ముందున్నా ఇంతా ఆర్థిక, రాజకీయ సాంఘీక సమానత్వంలో రాలేదన్నారు. ఆశాస్త్రీయ భావాలతో మహిళలను వంటింటికే పరిమితం చేసే పాలకుల విధానాలపై చైతన్యం కావాలన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలపై సంఘటీతంగా పోరాడుదామన్నారు. ఈనె 25న హైదరాబాద్‌లో జరుగు ఐద్వా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు.

# నారా లోకేష్ ఆధ్వర్యంలో తెలంగాణ తెదేపాకు పూర్వ వైభవం



తల్లాడ, మహా : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మంత్రి నారా లోకేష్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకొని ఉన్నత పదవులను అధిరోహించాలని తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు తాళ్లూరి అప్పారావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో తెదేపాకు సైనికుల్లాంటి కార్యకర్తలు ఉన్నారని పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా తెదేపాకు పూర్వ వైభవం వస్తుందని అన్నారు. లోకేష్ ఆధ్వర్యంలో తెలంగాణలో కూడా పార్టీకి మంచి రోజులు వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరపాలి

పినపాక, మహా: భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బహుజన వర్గాల విమోచకుడు, భారత గణతంత్రానికి పునాది వేసిన మహానాయకుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని గణతంత్ర దినోత్సవం రోజున ప్రతి గ్రామంలో, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో, ముఖ్యంగా నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేసి జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల తాసిల్దార్ శుక్రవారంక బహుజన ఉద్యమ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోంపల్లి తిరుపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ సేవా సమితి ములుగు జిల్లా ఇన్?చార్జ్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు, షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి తదితర నాయకులు గ్రామస్థాయి కార్యకర్తలతో కలిసి ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకుని అధికారికంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...



ముఖ్యంగా గణతంత్ర దినోత్సవం అనేది కేవలం జెండా ఎగరేసే కార్యక్రమం మాత్రమే కాకుండా, భారత రాజ్యాంగ విలువలను ప్రజలకు గుర్తు చేసే పవిత్ర సందర్భమని పేర్కొన్నారు. రాజ్యాంగం లేకపోతే ఈ దేశంలో కోట్లాది మంది బడుగు, బలహీన, దళిత, ఆదివాసీ, మైనార్టీ వర్గాలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు ఉండేవి కావని నాయకులు స్పష్టం చేశారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ లేకపోతే ఈ దేశంలో ఓటు హక్కు, విద్యా హక్కు, ఉద్యోగ అవకాశాలు, చట్టపరమైన రక్షణలు బహుజనులకు దక్కేవి కావని తెలిపారు. అలాంటి మహానాయకుడి చిత్రపటాన్ని గణతంత్ర దినోత్సవం రోజున ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టకపోవడం అనేది రాజ్యాంగ ఆత్మకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రస్తుతం చాలా గ్రామాల్లో జెండా ఆవిష్కరణ జరుగుతున్నప్పటికీ, రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ చిత్రపటానికి తగిన గౌరవం దక్కడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాల్లో కూడా అంబేద్కర్ ఫోటో లేకుండా కార్యక్రమాలు నిర్వహించడం బాధాకరమని తెలిపారు. ఈ డిమాండ్?ను కేవలం ఒక మండలానికి లేదా జిల్లాకే పరిమితం చేయకుండా, రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయాలని వారు కోరారు. పాఠశాలలు, మండల కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లు, పోలీస్ స్టేషన్లు, గ్రామపంచాయతీలు అన్నింటిలోనూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటంతో జెండా ఆవిష్కరణ జరగాలని స్పష్టం చేశారు. దీంతో పాటు విద్యార్థులకు రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా నిర్వహించాలని నాయకులు సూచించారు. చిన్ననాటి నుంచే అంబేద్కర్ చేసిన సేవలను తెలుసుకుంటేనే సమానత్వం, సోదరభావం వంటి విలువలు సమాజంలో బలపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి ములుగు జిల్లా ఇన్?చార్జ్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు, షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శితో పాటు గ్రామానికి చెందిన పలువురు యువకులు, సామాజిక కార్యకర్తలు కోడిరెక్కల సంతోష్, ఇనుముల వెంకటేశ్వలు, రాము, కోడిరెక్కల ప్రవీణ్, గంట ఎర్రయ్య, రాధమళ్ళసాంబ శివరావు తదితరులు పాల్గున్నారు.



# తహాశీల్దారు, ఎంపీడీవోలను సన్మానించిన సర్పంచులు

**తల్లాడ, మహా :** తల్లాడ మండల నూతన సర్పంచులు శుక్రవారం తల్లాడ మండల అధికారులను సన్మానించారు. తహసిల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో ఏనుగు సురేష్ బాబులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. కొత్త వెంకటగిరి సర్పంచ్ దీవెల కృష్ణయ్య, బిల్లుపాడు సర్పంచ్ ఏనిక రమాదేవి, పాత మిట్టపల్లి సర్పంచ్ పొట్రూ స్వప్న అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జక్కంపూడి కిషోర్, ఫోట్రూ శరత్ బాబు ఉన్నారు.

# శ్రీ లక్ష్మీ తులసీ పేపర్ బోర్డు ప్రాంగణంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**అశ్వారావుపేట, జనవరి 23, మహా :** అశ్వారావుపేట పోలీసుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ తులసీ పేపర్ బోర్డు ప్రాంగణంలో 'అరైవ్ అలైవ్ -- 2026' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, వేగ నియంత్రణ ప్రాధాన్యతపై కూడా వివరించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాలకు ప్రమాదంగా మారుతుందని పోలీసులు హెచ్చరించారు. రోడ్డు నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్.ఐ అఖిల, పోలీసు సిబ్బంది, పేపర్ బోర్డు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలన

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పాల్వంచ పట్టణంలో ఉన్న అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం ఎంపిక చేసిన గదులను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు అనుగుణంగా గదుల ఏర్పాటు, స్థల వినియోగం, అంతర్గత ఏర్పాట్లు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి విభాగానికి కేటాయించే గదులను స్పష్టంగా గుర్తించి నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ రిసీవింగ్ ప్రక్రియలు క్రమబద్ధంగా జరిగేలా స్థల ఏర్పాట్లు ఉండాలని కౌంటింగ్ నిర్వహణకు అనువైన విధంగా సరిపడ స్థలం వెలుతురు గాలి ప్రసరణ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత ఆశయంతో ముందుకు సాగాలి

- కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి
- క్రమశిక్షణతో మెలిగి ఉత్తమ పౌరులుగా ఎదగాలి
- కారేపల్లి కళాశాల వార్షికోత్సవ సభలో ప్రిన్సిపాల్ విజయకుమారి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు



**కారేపల్లి, మహా:** విద్యార్థులు ఉన్నత ఆశయంతో ముందుకు సాగాలని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారి, సింగరేణి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు అన్నారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ విజయకుమారి, అతిథిగా విచ్చేసిన కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ... రాబోయే వార్షిక పరీక్షలకు ప్రణాళిక బద్దంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు,అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కళాశాలలో గతంలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారని వారందరినీ స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి కోట్లాది రూపాయల విలువచేసే భూమిని దానంగా ఇచ్చిన కీర్తిశేషులు నేదునూరి వీరరాఘవరావు ఆయన కుటుంబీకుల సేవలు మరువలేనివని అన్నారు.కళాశాల మంజూరు కోసం కార్పస్ ఫండ్ చెల్లించిన కీర్తిశేషులు కుమ్మరికుంట్ల రాములు సేవలు కూడా గుర్తించదగ్గవని కొనియాడా రు. కళాశాల భవనాల మరమ్మతుల కోసం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కళాశాల అభివృద్ధి కోసం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం కళాశాల ప్రిన్సిపల్ పడే తపనతో పాటు అధ్యాపక బృందం కూడా కృషి చేయడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా కళాశాలలో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో స్థలదాత కుమారుడు నేదునూరి నరేష్, కార్పస్ ఫండ్ విరాళ దాత కుమారుడు కుమ్మరి కుంట్ల నాగేశ్వరరావు, కారేపల్లి జెడ్పిఎస?స్ ప్రధానోపాధ్యాయుడు శ్యామ్, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు(పూర్వ విద్యార్థి)లలిత,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయ, అధ్యాపకులు శ్రీనివాసరావు, సుధా, పాల్గొన్నారు.












# పోటీకి సై..!

## కొత్తగూడెంలో వేడెక్కుతున్న రాజకీయం

## ఇరు పార్టీల నుండి దరఖాస్తుల వెల్లువ



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందడి తీవ్రమైంది. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రేపోమాపో విడుదలయ్యే అవకాశం ఉండడంతో ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థల ఎంపికలో నిమగ్నమయ్యాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని మేయర్ పీఠాన్ని దక్కించు కోవాలనే పట్టుదలతో ఉంది. ఈ మేరకు బలమైన అభ్యర్థులను బరిలోకి దింపడానికి కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో వార్డుల్లో పార్టీ టికెట్ కోసం పోటీ తీవ్రంగా ఉంది. టికెట్ రాని పక్షంలో స్వతంత్రులు గానైనా పోటీ చేయాలనే ఆలోచనలో నాయకులు సిద్ధమవుతున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇదే జరిగితే ఆ పార్టీకి తలనొప్పిగా మారే అవకాశముంది. పోటీలో ఉండేందుకు ఇటు కాంగ్రెస్ నుండి బీ ఆర్ ఎస్ పార్టీ నుండి పోటీ దారుల దరఖాస్తులు వస్తున్నాయి. సమావేశాలు సైతం ఏర్పాటు చేసుకొని కాంగ్రెస్ బిఆర?స్ పెద్దలు గెలుపు గుర్రాలపై చర్చించుకుంటున్నారు. పాల్వంచ సుజాతనగర్ కొత్తగూడెం కలిపి కార్పొరేషన్ గా ఏర్పాటు చేయడంతో పోటీ రసవతరంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### తేలని పొత్తులు...

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ సిపిఐ పొత్తు ఉంటుందని కొందరు రాజకీయ నాయకులు చర్చించు కోగా మరికొందరు ఉండదని బహిరంగంగా మాట్లా డుకుం టున్నారు. మేయర్ పదవిని దక్కించుకునేందుకు కాంగ్రెస్ సింగిల్గానే పోటీ చేస్తుందని ఆ పార్టీకి చెందిన ఒకరిద్దరు ప్రము ఖులు జిల్లా కేంద్రంలోని ఆదరణ సెంటర్లలో చర్చించుకోవడం గమనార్హం. అయితే కాంగ్రెస్ సిపిఐ పొత్తుపై స్పష్టత రాలేదు. మరో దిక్కు బీఆర?స్ సిపిఎం పొత్తు పెట్టుకునే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతుంది. పొత్తులు ఉంటే పోటీ ఒకరకంగా ఉంటుందని లేకుంటే మరో రకంగా ఉంటుందని ప్రజలు సామాజిక కార్యకర్తలు మాట్లాడుకోవడం విశేషం.



# 12వ వార్డులో పడకేసిన పారిశుద్ధ్యం

- రోడ్డుపైనే చెత్తకుప్పల నిల్వలు
- వ్యాధులు ప్రబల్లే అవకాశం
- ఆందోళన చెందుతున్న కుటుంబాలు
- పట్టించుకునే వారేరంటూ అసహనం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని 12వ వార్డు రాంనగర్లో పారిశుద్ధ్యం పడకేసింది. గత కొద్ది రోజులుగా రోడ్డు పక్కనే చెత్తకుప్పల నిల్వలు దర్శనమిస్తున్నప్పటికీ వాటిని తీసివేయించే విషయంలో ఎవరు పట్టించు కోకపోవడం విచారకరం. రోడ్డుకి ఇరువైపులా చెత్త పేరుకు పోయి ఉండటం వల్ల రాకపోకలు సాగించే వారికి అసౌకర్యంగా మారింది. మురికి కాలువల పూడికతీత, చెత్త సేకరణ సక్రమంగా లేకపోవడం, బ్లీచింగ్ పౌడర్ చల్లకుపోవడంతో దోమలు విజృంభించి కొందరు అలర్జీ దగ్గు జలుబుతో బాధపడుతున్నట్లుగా తెలుస్తుంది. పర్యవేక్షణ లేకపోవడం వల్ల "స్వచ్ఛ తెలంగాణ" నినాదాలకే పరిమితమై, కాలనీలు కంపుకొడుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు.

### పరిస్థితి తీవ్రత...

కాలువలు సకాలంలో శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి, దోమల ఉత్పత్తి పెరిగి వ్యాధులు ప్రబలుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త సేకరణ సరిగా లేకపోవడం వల్ల రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోతోంది. గతంలో ఉన్న 'పల్లె ప్రగతి' వంటి కార్యక్రమాలు సరిగ్గా అమలు కాకపోవడంతో పారిశుధ్యం పడకేసింది. పారిశుద్ధ్యం కొన్ని వాడలకే పరిమితమై, సమయం దాటి శుభ్రం చేయడం వల్ల దుమ్ము, ధూళితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామాలు, పట్టణాలు మెరిసిపోవాలంటే పారిశుధ్య పనులు రోజూ ఉదయం 5 నుంచి 7 గంటల లోపు జరగాలని స్థానికులు కోరుతున్నారు.